నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12



శాయంపేట మండలం పత్తిపాక ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పక్కన వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

# బతుకుకు భరోసా





## పెరగనున్న ఆసరా పింఛన్లు

- దివ్యాంగులకు ఆదెరువు
- జయశంకర్ జిల్లాలో 58,062 మంది లబ్ధిదారులు
- ప్రతి నెలా 13.77కోట్లు చెల్లింపు
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం
- స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ గిఫ్ట్

2

ఏ ఆదెరువు లేని పేదలకు సీఎం కేసీఆర్ పెద్దదిక్కుగా మారారు. వారి బతుకుల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఆసరా పింఛన్లు ఇచ్చి భరోసా నింపుతున్నారు. ప్రతి నెలా వారి బ్యాంకు అకౌంట్లలో డబ్బులు వేస్తున్నారు. రూ.200, రూ.300 కాదు.. దివ్యాంగులకు రూ.4వేలు, ఇతరులకు రూ.2వేలు ఇస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 58,062 మంది లబ్ధిదారులు ఉండగా వీరికి ప్రతి నెలా రూ.13.77 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇందులో దివ్యాంగులు 6,861 మంది ఉన్నారు. మళ్లీ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు పెంచనున్నట్లు మ్యానిఫెస్టోలో పొందుపర్చింది. దివ్యాంగులకు రూ.6వేలు, ఇతరులకు రూ.5వేలు అందనున్నాయి. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మేమంతా బీఆర్ఎస్ వెంటే ఉంటామని స్పష్టం చేస్తున్నారు.

- జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)



### కేసీఆర్ మాకు పెద్ద దిక్కు



*మాకు పింఛన్ ఇంతగా ఎవలు ఇయ్యలె. కాంగ్రెసోళ్లు రూ.200 ఇచ్చేటోళ్లు. అవి మాకు ఎటూ సరి పోయేది కాదు. కొన్నేళ్లు గడిచినా పింఛన్ పెంచలేదు. కేసీఆర్ అచ్చినంక మాకు పెద్ద కొడుకులా దిక్కు అయిండు. ఇప్పుడు రూ.2వేల పింఛన్ ఇస్తున్నడు. మా అవసరాలు తీరుతున్నయ్. మళ్ల గెలిస్తే రూ.5వేలు ఇస్తడట. కేసీఆర్ సారు చెప్పాడంటే ఇత్తడు. ఆయననే గెలిపించుకుంటం. సారు మాటిత్తె తప్పడు రూ.5వేల ఇచ్చి తీరుతడు.*

- చెలుమోజు ప్రమీల, గణపురం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతే..

10

- దేవుడి డబ్బులు వాడుకోవాల్సిన అవసరం నాకు లేదు
- జీవితంలో ఎన్నడూ చేయిచాచి పైసా తీసుకోలే
- కళ్లుండీ అభివృద్ధిని చూడలేని కబోదులు ప్రతిపక్ష నేతలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- ప్రజలే మా బలం, బలగం : జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి
- శాయంపేట మండలంలోని 14 గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనాలు

# సీఎం కేసీఆర్ ప్రజల పక్షం

- తెలంగాణ ప్రజలను ఆదుకున్నది.. సాదుకున్నది ఆయనే
- నాడు ప్రభాకరన్న పోడు చేయిస్తే.. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది
- తుది శ్వాస వరకు ప్రజా సేవకే నా జీవితం అంకితం
- గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలు అందించడమే లక్ష్యం .. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- ములుగు మండలంలో విస్తృత ప్రచారం

12




ములుగు మండలం లాలాయిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- నాగజ్యోతి గెలుపు పక్కా... మెజార్టీనే తేలాల్సి ఉంది
- అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు
- బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి
- ములుగులో వెంకటాపూర్ మండల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

12



బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది..

12లో

- పార్టీలో చేరాలంటూ బేరసారాలు ఆడడం సిగ్గుచేటు
- ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలంతా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారు
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



కాటారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్